**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/127/2018. తేది:16-08-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

జాతీయ వ్యవసాయ పరిశోధన మరియు యాజమాన్య సంస్థ (నారమ్) గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకొంది. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనాభవనంలోని కమిటి హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు సమక్షంలో రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీర్‌కుమార్, నారమ్ సంచాలకులు డా॥సి.హెచ్.శ్రీనివాసరావు అవగాహన పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి డా॥వి.ప్రవీణ్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉన్న వ్యాపార అవకాశాలను విద్యార్థులు, ఉపయోగించుకొనేందుకు అవసరమైన నమూనాలను (మోడల్స్) రూపొందించాలని చెప్పారు. అలాగే విద్యార్థులకు వ్యాపారంలో నైపుణ్యాలు కల్పించడంతోపాటు పని అనుభవం కల్పించేందుకు నారమ్ తోడ్పాటు అందించాలని కోరారు. మిల్లెట్ ఇంకుబేషన్ సెంటర్ రూపొందిస్తోన్న ఉత్పత్తులకు వాణిజ్య అవకాశాలు పెంచేందుకు నారమ్ సహకారం అందించనుంది. అలాగే వ్యవసాయ వాణిజ్య రంగంలోకి రావాలనుకునే వారికి వ్యాపార, వాణిజ్య, మార్కెటింగ్ వంటి అంశాలపై మెళకువలు అందించేందుకు ఈ ఒప్పందం ద్వారా పరస్పర సహకారం పొందనున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఇరు సంస్థలకు ప్రయోజనం చేకూరనుందని ఉపకులపతి అన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు, ఫుడ్స్ అండ్ న్యూట్రిషన్ విభాగం శాస్త్రవేత్తలు, మిల్లెట్స్ ఇంకుబేషన్ కేంద్రం శాస్త్రవేత్తలతోపాటు నారమ్ అధికారులు కూడా పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి